అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న ప్రభుత్వం

ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్

తోలుకోడు(మైలవరం): అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పనిచేస్తోందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. మైలవరం మండలం తోలుకోడు గ్రామంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తోలుకోడు గ్రామంలో అభివృద్ధికి రూ.2,95,64,689,సంక్షేమానికి రూ.14,08,89,975 ప్రభుత్వం మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. మైలవరం అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి వైఎస్సార్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందన్నారు. పేదలందరికీ ఇళ్లు, గృహ నిర్మాణం, మన బడి నాడు–నేడు, రైతు భరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్ నిర్మాణం, సిమెంట్ రోడ్లు, మురుగు దొడ్ల నిర్మాణం, శ్మశాన వాటిక అభివృద్ధి, గ్రావెల్ రోడ్లు, కచ్చా సైడ్ డ్రైయిన్‌లు, తాగునీటి సరఫరా, అంగన్‌వాడీ అభివృద్ధి పనులు అన్నింటికీ రూ.2.95,64,689 మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే వసంత పూల మాలలు వేసి నివాళులర్పించారు.



మహిళకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్



లబ్ధిదారులకు పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే వసంత

పింఛన్ల అందజేత

మైలవరం: మైలవరం మండలం తోలుకోడు గ్రామంలో శుక్రవారం కొత్తగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రా మంలో ఏడుగురికి కొత్తగా పింఛన్లు మంజూరయ్యా యని పేర్కొన్నారు. ఇది పేదల ప్రభుత్వం అని, ఎ టువంటి వివక్షకు తావులేకుండా, అర్హతలే ప్రా మా ణికంగా పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.









విజయవాడ ఆస్పత్రులకు వెళ్లి పింఛన్ అందజేత


విజయవాడలో చికిత్స పొందుతున్న చిట్టిమ్మకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్

రెడ్డిగూడెం: ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండలం కూనపరాజు పర్వ గ్రామ సచివాలయం చెందిన వలంటీర్ కోటేశ్వరమ్మ తనవిధుల్లో భాగంగా విజయవాడ వెళ్లి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గురజాల చిట్టిమ్మ, కోలిగాపోగు పుష్పరాజ్యం కిడ్నీ ఆపరేషన్ చేయించుకుని తమ బంధువుల ఇంటి వద్ద ఏలూరు జిల్లా ముసునూరు మండలం అక్కిరెడ్డిగూడెంకు వెళ్లి వలంటీర్ కోటేశ్వరమ్మ పింఛన్ అందజేసి, సేవా దృక్పథం చాటుకుంది. అలాగే అదే గ్రామానికి చెందిన గురిజాల ఏసోబు విజయవాడలోని ఆస్పత్రిలో కాలు సర్జరీ చేయించుకున్న అతడికి వలంటీర్ విజయవాడ వెళ్లి పెన్షన్ పంపిణీ చేసింది.

పింఛన్లతో పేదలకు మేలు

ముసునూరు: అర్హులందరికీ వైఎస్సార్ పింఛన్ కానుకల పథకం పేదలకు మేలు చేస్తోందని ఎంపీపీ ఆర్.కృష్ణకుమారి పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ వలంటీర్లు పింఛన్ల పంపిణీని శుక్రవారం తెల్లవారు జామునే ఆరంభించారు. మండలంలో మొత్తం పెన్షన్లు 7,855 కాగా, మధ్యాహ్నం లోపే 76.87 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేసినట్టు ఎంపీడీఓ జి.రాణి తెలిపారు.

నేడు ఎమ్మెల్యే, ఎంపీ పర్యటన

ముసునూరు: నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, ఎంపీ కోటగిరి శ్రీధర్ శనివారం ముసునూరు మండలంలో పర్యటించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మూల్పూరి నాగవల్లేశ్వరరావు తెలిపారు. గోపవరం, చింతలవల్లిల్లో నిర్వహించనున్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సభల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. అనంతరం సచివాలయాలు, వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల భవనాలను ప్రారంభిస్తారని తెలిపారు. చింతలవల్లి శివారు గోగులంపాడులో ఏర్పాటుచేసిన దివంగత నేత వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు ప్రారంభం కానున్న ఈ కార్యక్రమాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు, హాజరు కావాలని కోరారు.

క్రీడా పరికరాల వితరణ అభినందనీయం


విద్యార్థులకు క్రీడా పరికరాల అందజేసిన ఉపాధ్యాయులు

ముసునూరు: హైస్కూల్ విద్యార్థుల కోసం క్రీడా పరికరాలు అందించి, వారిని క్రీడల వైపునకు ప్రోత్సహించడం అభినందనీయమని ఇన్‌చార్జి హెచ్‌ఎం వాణి కుమారి పేర్కొన్నారు. ముసునూరు చారిత్రక జిల్లా పరిషత్ హైస్కూల్లో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు మహ్మద్ ఆలీఖాన్ తన సొంత నిధులు రూ.20 వేలతో క్రీడా పరికరాలు, క్రీడా కోర్టుల సామగ్రి అందజేశారు. ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, ఫ్రాన్సిస్, యువరాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్స్

మైలవరం: ప్రతిభ కలిగి ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల కోసం అమెరికాలోని చికాగోలో స్థిరపడిన డాక్టర్ రత్నం చిట్టూరి, మరి కొందరు ప్రవాస భారతీయుల సహకారంతో నార్త్ సౌత్ ఫౌండేషన్–విజయవాడ చాప్టర్ కో–ఆర్డినేటర్, లయన్స్ ఎడ్యుకేషనల్ స్కాలర్‌షిప్స్ ఏర్పాటు చేసినట్లు సంస్థ ప్రతినిధి ప్రవాసాంధ్రులు మేక శ్రీలత తెలిపారు. మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో నార్త్ సౌత్ ఫౌండేషన్ ఉపకార వేతనాల అవగాహన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీలత మాట్లాడుతూ 1989 నుంచి ప్రతిభ కలిగి ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు సాయం చేసేందుకు ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో లయన్స్ ఎడ్యుకేషనల్ స్కాలర్‌షిప్స్, డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ లయన్ సూరపనేని వెంకటరత్నం, కళాశాల చైర్మన్ లకిరెడ్డి ప్రసాదరెడ్డి, ఆయన సతీమణి బేబీరాణి, ప్రిన్సిపాల్ డాక్టర్ కే అప్పారావు, రెడ్‌క్రాస్ సొసైటీ సెక్రటరీ, ట్రెజరర్ గూడూరు నాగిరెడ్డి పాల్గొన్నారు.

వ్యాయామోపాధ్యాయుడు, హెచ్‌ఎంకు అవార్డులు


కలెక్టర్ ఢిల్లీరావు నుంచి జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందుకున్న శ్యాంసుందరరావు, వెంకయ్య

మైలవరం: ఎన్టీఆర్ జిల్లా మైలవరం ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం ఎం.శ్యాంసుందరరావు, వ్యాయామోపాధ్యాయుడు కే వెంకయ్య జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, డీఈఓ రేణుక నుంచి అవార్డులు అందుకున్నారు. వీరిని ఎంపీపీ ఇస్రావత్ ప్రసన్న రాణిస్వామి, జెడ్పీటీసీ సభ్యుడు ఎస్. తిరుపతిరావు, సర్పంచ్ గరికపాటి మంజుభార్గవి, పీఎంసీ చైర్మన్ పీ. రవికుమార్, పాఠశాల సిబ్బంది శుక్రవారం అభినందించారు. ఎన్టీఆర్ జిల్లా క్రీడా ఎక్సలెన్స్ అవార్డు నందు మైలవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు 2022–23 సంవత్సరంలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో కనబర్చి రాష్ట్ర స్థాయిలో ఎన్టీఆర్ జిల్లా తరపున పోటీపడి పాఠశాలను తృతీయ స్థానంలో నిలబెట్టారు. దీంతో గత నెల 27న జరిగిన క్రీడా దినోత్సవం సందర్భంగా హెచ్‌ఎం, వ్యాయామోపాధ్యాయుడు కలెక్టర్, డీఈఓ నుంచి ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందుకున్నారు.

మనోహరం త్యాగరాజ కృతి వైభవం




విజయవాడ కల్చరల్: లయనాద కళాస్రవంతి ఆధ్వర్యంలో దుర్గాపురంలోని శివరామకృష్ణ క్షేత్రంలో నిర్వహిస్తున్న లంకా వేంకటేశ్వర్లు సంగీత సంస్మరణోత్సవాలు త్యాగరాజ స్వామి కృతి వైభవాన్ని చాటుతున్నాయి. శుక్రవారం నాటి కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సంగీత విద్వాంసులు వాగ్గేయకార కృతులను మధురంగా ఆలపించారు. శ్రావణి కచేరీతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. చిన్నారులు పొరుపల్లి ఇభానస్ మాండలిన్‌పై పొరుపల్లి ప్రభానస్ వేణువుపై మహాగణపతిం ఆదితాళం, ఎందరో మహానుభావులు, సామజవరగమన త్యాగరాజ స్వామి కృతులు వెంకటచాల నిలయ కీర్తనలను పలికించారు. చివరిగా జే శ్రీరాం, కేవీ శ్రీరాం, డీ విఘ్నేశ్,కేవ సుధాంశు త్యాగరాజ స్వామి దివ్యనామ సంకీర్తనలు ఆలాపించారు. కేవీ సుబ్బారావు హార్మోనియం, రాఘవచరణ్ తబలపై, అరవింద్ మృదంగంపై సహకరించారు.

వీఎంసీ ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్ మేళా

పటమట(విజయవాడతూర్పు): నగరంలోని న్యూ రాజేశ్వరిపేట, వాంబే కాలనీలో గతంలో కేటాయించిన ఇళ్ల లబ్ధిదారులకు, కొనుగోలు చేసిన వారికి వీఎంసీ రిజిస్ట్రేషన్ మేళా నిర్వహిస్తుందని కమిషనర్ స్వప్నిల్‌దినకర్ పుండ్కర్ శుక్రవారం తెలిపారు. ప్రభుత్వం నుంచి ఇళ్లను ఎలాట్ పొందినవారు, ఎలాట్ పొందిన 10 సంవత్సరాల తర్వాత కొనుగోలు చేసిన నాన్‌ఎలాట్ దారులకు రిజిస్ట్రేషన్ చేస్తున్నామని స్పష్టం చేశారు. ఇందుకు గజం రూ. 100 చొప్పున 40 గజాల స్థలానికి రూ. 4వేలు, రిజిస్ట్రేషన్ చార్జీల నిమిత్తం రూ. 860 చొప్పున చెల్లించాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేయించుకునేవారు ఒరిజినల్ ఎలాట్‌మెంట్ పట్టా, నాన్‌ఎలాట్‌మెంట్‌దారులైతే వారి పేరుత ఒరిజినల్ విక్ర య డాక్యుమెంట్ (లింక్‌తో సహా), నోటరీ అఫడవిట్, ప్రస్తుతం చెల్లిస్తున్న నీటి, ఇంటి పన్నుల రసీదులు, ఆధార్‌కార్డు నకలు, ఇద్దరి సాక్షుల ఆధార్‌కార్డు నకలు తీసుకుని న్యూ రాజరాజేశ్వరి పేటలోని సచివాలయం నంబరు 233, వాంబే కాలనీలోని డి–బ్లాక్ కమ్యూనిటీ హాల్లో జరిగే మేళాలో సంప్రదించాలని కోరారు.



















క్లుప్తంగా

స్టేషనరీ కొనుగోలుకు తీర్మానం

గంపలగూడెం: మండలంలోని రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన స్టేషనరీ కొనుగోలుకు తీర్మానం చేశారు. గంపలగూడెం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గోగులమూడి శ్రీలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం గంపలగూడెం, ఊటుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఆరోగ్య కేంద్రాలకు అవసరమైన రెండు బీరువాలు, ఒక ఫ్రిజ్ కొనుగోలుకు ఆమోదం తెలిపారు. ఎంపీడీఓ వై పిచ్చిరెడ్డి, వైద్యాధికారి శృతి, వైద్యులు సురేష్ పాల్గొన్నారు.

కల్యాణమస్తు నగదు పంపిణీ



చాట్రాయి: కృష్ణా మిల్క్‌యూనియన్ అమలు చేస్తోన్న కల్యాణమస్తు పథకం నగదు శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో పంపిణీ చేశారు. ఈ పోలవరంలో పాల ఉత్పత్తిదారుడు నూకరాజు శేషంరాజు కుమారుడు నాగేంద్ర రాజు వివాహం సందర్భంగా కల్యాణమస్తు కింద రూ.20 వేలు విలువ చేసే బంగారు నాణేన్ని పీఏసీఎస్ చైర్మన్ చెలికాని బాబ్జి అందజేశారు. కార్యక్రమంలో మిల్క్‌యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యుడు బొంతు రామచంద్రరావు, పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రాంబ్రహ్మాం జెండా ఊరేగింపు



గంపలగూడెంలో రాంబ్రహ్మాం జెండా ప్రదర్శన

గంపలగూడెం: గంపలగూడెంలో హిందూ ముస్లింలు ఐక్యంగా రాంబ్రహ్మాం జెండాను శుకవారం భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. ప్రతి ఏటా శ్రావణమాసంలో మూడో శుక్రవారం జెండాను గ్రామంలో ప్రదర్శించడం ఆనవాయితీ. స్థానిక జెండారావి చెట్టు వద్ద నుంచి జెండాను గ్రామంలోని అన్ని వీధుల్లో ఊరేగించారు. గంపలగూడెంకు చెందిన కొండా వెంకటరెడ్డి, అనురాధ దంపతులచే ముందుగా రావి చెట్టువద్ద జెండా సేవను ప్రారంభిస్తూ పూజలు చేశారు. జెండాను ఊరేగిస్తే వరుణ దేవుని కరుణ లభిస్తుందని, జెండాకు మొక్కితే దీర్ఘకాలిక వ్యాధులనుంచి ఉపశమనం, సంతానలేమితో బాధపడే వారికి సంతానప్రాప్తి కల్గుతుందని ఇక్కడ ప్రజల నమ్మకం.

ఐక్య పోరాటానికి సిద్ధం కావాలి

రెడ్డిగూడెం: విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో ఐక్య పోరాటానికి సిద్ధం కావాల్సిన అవసరం ఉందని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పీవీ ఆంజనేయులు అన్నారు. సీపీఎం కార్యాలయంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరశిస్తూదేశ వ్యాప్తంగా ఆగస్టు 30వ తేదీ నుంచి సెప్టెంబర్ 4వ తేదీ వరకు ఊరు, వాడ, ఇంటింటికీ సీపీఎం సర్వే నిర్వహిస్తూ కరపత్రం ప్రచారం చేస్తూ ఉంటామన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యలు పరిష్కరించడంలో, ధరలను అదుపు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తొమ్మిదేళ్లలో పెట్రోల్, డీజిల్ నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటాయన్నారు. సీపీఎం మండల కార్యదర్శి జంగా వెంకటరెడ్డి, నాయకులు మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యం

ఎమ్మెల్యే ప్రతాప్, జెడ్పీ చైర్‌పర్సన్ హారిక



ఆగిరిపల్లిలో బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవన నిర్మాణానికి శంకుస్థాపన శిలాఫలాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వెంకట ప్రతాప్ అప్పారావు, జెడ్పీ చైర్‌పర్సన్ హారిక

నూజివీడు(ఆగిరిపల్లి): రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తూ వైద్యశాఖలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. ఆగిరిపల్లిలో రూ.50 లక్షల వ్యయంతో చేపట్టే బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవన నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు కృష్ణా జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారికతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ భవన నిర్మాణం పూర్తయితే, ఇక్కడ లేబొరేటరీ, కలెక్షన్ సెంటర్‌లో వంద నుంచి 150 రకాల రక్తపరీక్షలు, ఇతర పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఏలూరు జిల్లాలో ఇలాంటి సెంటర్లు ఏడు మంజూరైతే నూజివీడు నియోజకవర్గంలో ఆగిరిపల్లిలో ఒకటి ఏర్పాటు చేశామన్నారు. ఈ సెంటర్‌లో అధునాతన పూర్తి ఆటోమేటిక్, సెమీ ఆటోమేటిక్ ఎనలైజర్లను ఏర్పాటు చేసి కంప్యూటరైజ్డ్ రిపోర్ట్‌లను అందజేయనున్నట్టు చెప్పారు. విద్య, వైద్యం బలోపేతానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఇందులో భాగంగా ఆగిరిపల్లిలో రూ.2.30 కోట్లతో, రమణక్కపేటలో రూ.1.85 కోట్లతో, కోనేరుపేటలో రూ.80 లక్షలతో, ఎమ్మార్ అప్పారావు కాలనీలో రూ.80 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నిర్మించనున్నట్టు తెలిపారు. వీటిలో ఇప్పటికే రమణక్కపేట, కోనేరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించామన్నారు. ఏరియా ఆస్పత్రిలో రూ.21.30 కోట్లతో నూతన ఆధునిక భవనాన్ని నిర్మిస్తున్నామన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను తీసుకొచ్చి ఇంటి వద్దకే వైద్యుని పంపి చికిత్సను అందిస్తున్నారని తెలిపారు. ఇలాంటి ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా ఉండి, మళ్లీ గెలిపించుకోవాలన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ విద్య, వైద్యం అందుబాటులోకి తెచ్చేందుకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తూ ప్రజల సంక్షేమానికి పాటుపడుతోందని చెప్పారు. ప్రజల కోసం పనిచేస్తున్న వైఎస్ జగన్ ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో కూడా గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీ స్టేట్ కో-ఆపరేటివ్ యూనియన్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి, ఎంపీపీ గోళ్ల అనూష, జెడ్పీటీసీ సభ్యుడు వీరబాబు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పలగాని నరసింహారావు, జిల్లా కార్యదర్శి మచ్చా హరిబాబు, ఉపాధ్యక్షురాలు పావనజ్యోతి సుజనకుమారి, పీహెచ్‌సీ వైద్యాధికారులు జగన్‌మోహన్‌రావు, షేక్ టీనా, హౌసింగ్ డీఈ బి.రంగారావు, ఆర్‌అండ్‌బీ డీఈ సీహెచ్ బాబూరావు, సర్పంచ్ లక్ష్మి పాల్గొన్నారు.

7, 8 తేదీల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆటల పోటీలు



ఆటల పోటీలకు అవసరమైన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ-2, ఉపాధ్యాయులు

నూజివీడు: మండలంలోని పల్లెర్లమూడిలో ఉన్న జెడ్పీ హైస్కూల్ ఆవరణలో ఈ నెల 7, 8 తేదీల్లో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు హైస్కూల్ హెచ్‌ఎం హనుమంతరావు శుక్రవారం తెలిపారు. ఎంఈఓ-2 జమలయ్య హైస్కూల్లో ఆటల పోటీల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లపై మండలంలోని పీడీలతో సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా ఏర్పాట్లు చేయాలన్నారు. 7న బాలురకు, 8న బాలికలకు ఆటలపోటీలు నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సుదర్శనం, వెంకటేశ్వరరావు, పీడీలు పి.రవీంద్ర, స్వప్న, రాణి, సరళ, రాజేంద్రప్రసాద్, నాగేశ్వరరావు, భవాని, నాగమణి, సబ్‌జోన్ సెక్రటరీ సుగుణరావు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



గర్భిణులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ

తిరువూరు: అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని తిరువూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ సత్యవతి పేర్కొన్నారు. మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం పౌష్టికాహార మాసోత్సవాలను ప్రారంభించిన సందర్భంగా సీడీపీఓ గర్భిణులకు అవగాహన సమావేశాలు నిర్వహించారు. చిరుధాన్యాలు, ఆకుకూరలు, గుడ్లు, పాలను రోజూ తీసుకోవాలని, చిన్నారులకు బాలామృతం ఇవ్వడం ద్వారా కూడా మంచి ఆరోగ్యం సమకూరుతుందని సీడీపీఓ తెలిపారు. తిరువూరులోని ఇందిరాకాలనీ, పాలిమేర డొంక, బెస్తబజారు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ కార్యకర్తలు, ఆయాలు, పిల్లల తల్లులతో పౌష్టికాహార అవగాహన ప్రదర్శనలు నిర్వహించారు. ఏసీడీపీఓ ఝాన్సీ, కార్యకర్తలు పాల్గొన్నారు. తిరువూరు ప్రాజెక్టు పరిధిలోని నాలుగు మండలాల్లో 265 అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సీడీపీఓ తెలిపారు.

పాడి పశువుల కొనుగోలుకు రుణ సౌకర్యం

పెనుగొలను(గంపలగూడెం): జగనన్న పాల వెల్లువలో భాగంగా వైఎస్సార్ చేయూత లబ్ధిదారులకు పాడి పశువుల కొనుగోలుకు గంపలగూడెం కేడీసీసీ బ్యాంకు ద్వారా రుణ సౌకర్యం కల్పిస్తామని మండల ప్రత్యేక అధికారి నాగరాజు తెలిపారు. గంపలగూడెం మండలం రాజవరం, జింకలపాలెం, చల్లగొండ్లవారిపాలెం గ్రామాలకు చెందిన వైఎస్సార్ చేయూత లబ్ధిదారులకు పెనుగొలను-2 రైతు భరోసా కేంద్రం వద్ద శుక్రవారం అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఎంపీడీఓ వై పిచ్చిరెడ్డి, పశు వైద్యాధికారి డి.అభిలాష్, జగనన్న పాల వెల్లువ రూట్ ఇన్‌చార్జి స్టాలిన్, కేడీసీసీ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు, సూపర్‌వైజర్ ఏసోబు, రాజవరం పీఏసీఎస్ అధ్యక్షుడు శేషగిరిరావు పాల్గొన్నారు.

మునుకుళ్లలో జేపీవీ రుణమేళా

మునుకుళ్ల(తిరువూరురూరల్): జగనన్న పాలవెల్లువ పథకం కింద పాడిపశువుల పెంపకం చేపట్టిన రైతులకు ప్రభుత్వం పలు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తిరువూరు ఇన్‌చార్జి ఎంపీడీఓ నాగేశ్వరరావు తెలిపారు. మండలంలోని మునుకుళ్ల సచివాలయంవద్ద జగనన్న పాలవెల్లువ పథకంలో పాలు పోసే 20 మంది మహిళా రైతులకు రుణాల మంజూరు నిమిత్తం శుక్రవారం రుణమేళా నిర్వహించారు. ఈఓపీఆర్‌డీ వెంకటరత్నం పాల్గొన్నారు.

రుణమేళాను సద్వినియోగం చేసుకోవాలి

తెల్లదేవరపల్లి (విస్సన్నపేట): జగనన్న పాలవెల్లువ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో చేయూత, స్వయం సహాయ గ్రూపు మహిళలకు, అర్హత గల మహిళలకు ఆవులు, పాడిగేదెలు, కొనుగోలు నిమిత్తం రుణాలు ఇవ్వనున్నట్లు ఎంపీడీఓ వెంకటరమణ పేర్కొన్నారు. తెల్లదేవరపల్లి క్లస్టర్ పరిధిలో తెల్లదేవరపల్లి, కలగర, చంద్రుపట్ల గ్రామాలకు శుక్రవారం జగనన్న పాలవెల్లువ రుణమేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 5వ తేదీన పుట్రేల క్లస్టర్ పరిధిలో పుట్రేల, వేమిరెడ్డిపల్లి, కొర్లమండ గ్రామాలకు పుట్రేల ఆర్‌బీకే వద్ద రుణ మేళా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సొసైటీ అధ్యక్షుడు నాగాచారి పాల్గొన్నారు.

ప్రభువుపై విశ్వాసం ఉండాలి



మైలవరం: విశ్వాసులు ప్రభువుపై విశ్వాసం కలిగి ఉండాలని ఆర్‌సీఎం మైలవరం విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ అనిల్ ఫ్రాన్సిస్ తెలిపారు. మైలవరం శాంతినగర్‌లోని ఆర్‌సీఎం చర్చిలో సెప్టెంబర్ మొదటి శుక్రవారం పురస్కరించుకుని పవిత్ర దివ్య బలి పూజ, దివ్య సత్ప్రసాద ఆరాధన, స్వస్థత ప్రార్థనలు నిర్వహించారు. విశాఖపట్నంకు చెందిన గుడ్ మార్నింగ్ హోలీ స్పిరిట్ టీం వారు దేవుని పవిత్రాత్మ శక్తి అనుభూతిని, ప్రేరణ కలుగజేశారు. లిటిల్ ఫ్లవర్ కాన్వెంట్ సిస్టర్స్, ఉపదేశకులు, విన్సెంట్ ది పాల్ సభ్యులు, దళ సభ్యులు, మదర్ థెరీసా యూత్, సంఘ పెద్దలు, 16 సంఘాల కతోలిక్ విశ్వాసులు పాల్గొన్నారు.

6న బైక్‌ల వేలం

గంపలగూడెం: గంపలగూడెం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎక్సైజ్, సారా దాడులకు సంబంధించిన నమోదైన కేసుల్లో సీజ్ చేసిన బైక్‌లను ఈ నెల ఆరో తేదీన వేలంపాటద్వారా విక్రయించనున్నట్లు ఎస్సై రాంబాబు తెలిపారు. ఆరోజు ఉదయం తొమ్మిది గంటల నుంచి గంపలగూడెం పోలీస్‌స్టేషన్ వద్ద వేలం పాటకొనసాగుతుందని పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం పోలీసుల స్వాధీనంలో ఉన్న 51 ద్విచక్ర వాహనాలకు వేలంపాట నిర్వహించనున్నట్లు తెలిపారు. పాటలో పాల్గొనదల్చిన వారు ముందుగా రూ. 500 చెల్లించాలని పేర్కొన్నారు.

ధరలు తగ్గించాలని ఆందోళన

తిరువూరు: కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్, ఎరువులు, పురుగుమందుల ధరలు తగ్గించాలని కోరుతూ తిరువూరు వార్డు సచివాలయాల ఎదుట శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. పెట్రో ధరల పెంపుతో నిత్యావసర సరుకుల ధరలపై ప్రభావం పడి సామాన్యుల జీవనప్రమాణాలు దిగజారుతున్నాయని సీపీఎం నాయకులు ఎస్‌వీ భద్రం ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం ధరలు తగ్గించేవరకు ఆందోళన కొనసాగిస్తామన్నారు. సీపీఎం నాయకులు రవి, వెంకటేశ్వరరావు, నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పింఛన్లు



మునగపాడులో నూతనంగా మంజూరైన పింఛన్లు అందజేస్తున్న ఎంపీపీ లక్ష్మీతిరుపతమ్మ



తిరువూరులో కొత్తగా మంజూరైన వైఎస్సార్ పింఛన్ల పంపిణీ

జి.కొండూరు: అర్హతే ప్రామాణికంగా తీసుకుని కుల, మత రాజకీయ భేదాలు లేకుండా ప్రతి ఒక్కరికీ పింఛన్లను అందజేస్తున్నట్లు ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ తెలిపారు. మండలంలోని జి.కొండూరు, మునగపాడు గ్రామ సచివాలయ పరిధిలో నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు ఎంపీపీ చేతులమీదుగా శుక్రవారం అందజేశారు.

తిరువూరులో..

తిరువూరు: మండలంలో కొత్తగా మంజూరైన వైఎస్ఆర్ పెన్షన్ కానుక నగదును శుక్రవారం పంపిణీ చేశారు. తిరువూరు నగరపంచాయతీ పరిధిలోని పలు వార్డుల్లో పెన్షన్ లబ్ధిదారులకు కౌన్సిలర్లు పరసా శ్రీనివాసరావు, మోదుగు ప్రసాద్, వైఎస్సార్ సీపీ వార్డు ఇన్‌చార్జిలు తిరుమలశెట్టి వేణుబాబు, షేక్ జాకీర్‌లు వలంటీర్లతో కలిసి పంపిణీ చేశారు. మండలంలో 71 శాతం పెన్షన్లను తొలిరోజు పంపిణీ చేసినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వరరావు తెలిపారు.

కొత్త పింఛన్ల తనిఖీ

చాట్రాయి: మండలంలో కొత్తగా మంజూరైన పెన్షన్లను ముసునూరు ఎంపీడీఓ జి.రాణి శుక్రవారం తనిఖీ చేశారు. 395 మందికి కొత్తగా పెన్షన్లు మంజూరు కాగా వీటిలో 375 పెన్షన్లు అర్హత కలిగి ఉన్నాయని, మిగతావి అనర్హులుగా ఉన్నాయని ఎంపీడీఓ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ నాగరాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు

తిరువూరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాలు తిరువూరులో జరుగుతాయని వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు చలమాల సత్యనారాయణ తెలిపారు. ఉదయం 8.30 గంటలకు నియోజకవర్గ కార్యాలయంలో జరిగే సభలో, సేవా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కే రక్షణనిధి పాల్గొంటారని పేర్కొన్నారు.

నూజివీడులో బహిరంగ సభ

నూజివీడు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని నూజివీడు చిన్నగాంధీబొమ్మ సెంటర్‌లో శనివారం సాయంత్రం నాలుగు గంటలకు భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు శీలం రాము శుక్రవారం తెలిపారు. బహిరంగ సభకు ముందు వందలాది మంది కార్యకర్తలు, నాయకులతో పట్టణంలోని ప్రధాన వీధుల్లో బైక్‌ర్యాలీ నిర్వహిస్తామని పేర్కొన్నారు. సభలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మాజీ ప్రజాప్రతినిధులు, సానుభూతిపరులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

చాట్రాయిలో..

చాట్రాయి: మండలంలోని చాట్రాయిలో శనివారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మిద్దె బాలకృష్ణ తెలిపారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు వైఎస్సార్ విగ్రహం వద్ద నిర్వహించే ఈ కార్యక్రమానికి అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, హాజరు కావాలని కోరారు.

కొండపల్లిలో సబ్‌కలెక్టర్ పర్యటన



ముత్యాలమ్మ చెరువులో పట్టాల మంజూరుపై అధికారులతో చర్చిస్తున్న సబ్‌కలెక్టర్

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): కొండపల్లి మున్సిపాలిటీ ప్రత్యేకాధికారి, సబ్‌కలెక్టర్ అదితిసింగ్ శుక్రవారం కొండపల్లిలో పర్యటించారు. ముత్యాలమ్మ చెరువులో గత 40 ఏళ్లుగా నివాసాలు ఏర్పాటు చేసుకుని ఉంటున్న పేదలకు పట్టాలు మంజూరు చేయాలని స్థానిక 5వ వార్డు కౌన్సిలర్ మొగిలి దయాసాగర్ ఆమెను కోరారు. ఈ మేరకు తహసీల్దార్ శ్రీనివాసరావుతో కలిసి ముత్యాల చెరువు ప్రాంతాన్ని ఆమె పరిశీలించారు. పట్టాల మంజూరుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. పట్టాల మంజూరుకు సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని ఆమె హామీ ఇచ్చారు. అక్కడి నుంచి అరుణానగర్‌లో పర్యటించి తాగునీటి సమస్య పరిష్కారానికి చేపట్టాల్సిన విధివిధానాలను అధికారులకు సూచించారు.

రోడ్డు గుంతలు పూడ్పించిన చంటినాయన



ఆగిరిపల్లిలో ఏర్పడ్డ గోతుల్లో వెట్‌మిక్స్‌ను పోయిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

నూజివీడు(ఆగిరిపల్లి): ఆగిరిపల్లితో పాటు మండలంలోని చిన్నాగిరిపల్లి గ్రామంలోని ప్రధాన రహదారిపై భారీ వర్షాల కారణంగా గుంతలు పడిన నేపథ్యంలో ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు తనయుడు చంటినాయన స్వచ్ఛందంగా గుంతలు పూడ్చే పనులను శుక్రవారం ప్రారంభించారు. భారీ గుంతల్లో 250 టన్నుల వెట్‌మిక్స్ తోలించి పూడ్పించి చదును చేసి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేశారు. దీంతో రెండు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఏలూరు జిల్లా కార్యదర్శి మచ్చా హరిబాబు, ఎంపీటీసీ సాధం గోపి, ఆగిరిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.


సహజ సిద్ధంగా లభించే ఆహారాన్ని తీసుకోవాలి




విద్యార్థినులకు రక్త పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

మైలవరం: సహజ సిద్ధంగా లభించే ఆకు కూరలు, పాలు, గుడ్లు, చేపలు, ఎండిన ఫలాలు రోజువారి ఆహారంలో చేర్చుకుంటే రోగాలు దరి చేరవని ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ల రవి తెలిపారు. మైలవరం డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థినులకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. చంద్రాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఆర్.నరేష్ పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రవి మాట్లాడుతూ 12 శాతం కన్నా తక్కువ హిమోగ్లోబిన్ ఉంటే రక్తహీనతగా పిలుస్తారని, అటువంటి వారు ఐరన్ టాబ్లెట్స్ వాడాలన్నారు.

జేవీవీ అధ్యక్ష, కార్యదర్శులుగా రామ్‌కుమార్, లీల





ఏ.కొండూరు: మండలంలోని కంభంపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక మండల కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల నూతన కమిటీని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.గంగాధర్ సమక్షంలో ఎన్నుకున్నారు. జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడిగా ఎస్.రామ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా పి.లీల, గౌరవాధ్యక్షులుగా జి.రామయ్య, మండల కమిటీ సభ్యులుగా సీహెచ్ కృష్ణారావు, ఎం.పాపారావు, జే వెంకటేశ్వరరావు, సహాధ్యక్షులుగా జి.ఇస్సాక్, కోశాధికారిగా జి.రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్ తెలిపారు.

భక్తిశ్రద్ధలతో శ్రావణ శుక్రవారం పూజలు



తిరువూరు అష్టలక్ష్మి ఆలయంలో విశేషాలంకారం



తిరువూరు సత్యసాయి మందిరంలో కుంకుమ పూజలు

తిరువూరు: మండలంలోని పలు ఆలయాల్లో శ్రావణ శుక్రవారం సందర్భంగా విశేషపూజలు నిర్వహించారు. శ్రీసత్యసాయి భజన మందిరంలో మహాలక్ష్మీ దేవికి జరిపిన కుంకుమపూజలలో మహిళలు పాల్గొన్నారు. మందిర కమిటీ కన్వీనర్ దామెర ప్రభాకరరావు పర్యవేక్షించారు. శ్రీషిర్డీసాయి మందిరం, శ్రీఅష్టలక్ష్మీ దేవాలయం, శ్రీసంతోషిమాత ఆలయాల్లో శ్రావణ శుక్రవారం ప్రత్యేక పూజలు జరిగాయి.

రసాయనిక మందుల వాడకం తగ్గించాలి



కుంటముక్కలలో రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

జి.కొండూరు: పంటల సాగులో రసాయనిక మందుల వాడకం తగ్గించాలని జిల్లా వనరుల కేంద్రం డెప్యూటీ డైరెక్టర్ మాధవీలత అన్నారు. వైఎస్సార్ పొలంబడి కార్యక్రమంలో భాగంగా మండలంలోని కుంటముక్కల గ్రామంలో వరిపైరులో మిత్రపురుగుల, శత్రు పురుగుల నిష్పత్తిని గుర్తించే ప్రక్రియపై రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు. మాధవీలత మాట్లాడుతూ రైతులు తమ పైరులో శత్రుపురుగుల కంటే మిత్రపురుగులు అధికంగా ఉన్నట్లు గుర్తిస్తే మందులను పిచికారీ చేయాల్సిన అవసరం లేదన్నారు.

రీ సర్వేకు రైతులు సహకరించాలి



కొత్తూరు తాడేపల్లిలో రీసర్వే చేస్తున్న సర్వేయర్లు

కె.తాడేపల్లి(విజయవాడరూరల్): రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామాల్లో జరుగుతున్న భూముల రీసర్వేకు ఆయా గ్రామాల్లోని రైతులు సహకరించాలని డెప్యూటీ తహసీల్దారు ప్రవీణ్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. రీ సర్వే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కొత్తూరు తాడేపల్లికి విచ్చేసిన డెప్యూటీ తహసీల్దారు మాట్లాడుతూ రైతులకు సంబంధించిన భూముల రీ సర్వే చేయడం వలన భూముల్లో ఎక్కువ, తక్కువలను సరి చేయనున్నట్లు పేర్కొన్నారు. కాబట్టి రైతులు తమ భూములకు సంబంధించిన పట్టాల జిరాక్స్ కాపీలను రెవెన్యూ సిబ్బందికి అందజేయాలని, దాని వలన త్వరగా రీ సర్వే పూర్తి చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. రీ సర్వే పూర్తయిన తర్వాత రైతులకు ప్రత్యేకంగా కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి, వాటి వివరాలను ప్రభుత్వానికి తెలియజేయనున్నట్లు తెలిపారు. మండలంలో ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి రీ సర్వే పూర్తి చేసేందుకు జి.కొండూరు, తిరువూరు, విసన్నపేట, గంపలగూడెం మండలాల్లోని సర్వేయర్లను తీసుకొచ్చినట్టు ఆయన తెలిపారు. రీ సర్వేలో మండల సర్వేయర్ రమేష్ పాల్గొన్నారు.